Autobiography

# చిన్నితల్లి కోరిక

Sirigiri Srija



CHINNITHALLI KORIKA

సిరిగిరి శ్రీజ

# CHINNITHALLI KORIKA

Sirigiri Srija

MSCs II Year

TSWRDC, Nizamabad

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Sri.D. RONALD ROSE

Secretary, TSWREIS

Book Title : **Chinnithalli Korika**
Author : Sirigiri Srija
Editor : Dr. K. Sandhya Deepthi
First Edition : 2022

Copyright© **Sirigiri Srija**
The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project
SCHOOL OF
EMERGING WRITERS
TSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

## Author's Note :

Chinnithalli Korika is an autobiographical work which is all about human relations and importance of family in human life. For any individual, it is challenging to live within a joint family for many years. In this context, Srinivas is such a person who always believes that family is his strength and it is his responsibility to protect his family. He played an indispensable role in carrying forward the values of joint family by taking the all responsibilities on his shoulders throughout his life satisfactorily. His positive attitude sets a perfect example for all the individuals who operate in a joint family, to lead a happy life together. As long as I recollect my story, my mind and heart are filled with the sweet memories I shared with my family. The character of Srinivas inspires me more. We don't know if we would reach hell or heaven after leaving this earth, but family is the only way to see and experience heaven while we live on this earth.

**Sirigiri Srija**

# సామాన్యుల చరిత్రే చరిత్ర కావాలి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలు యివ్వాళ్ళ జాతీయ స్థాయిలో ప్రతిభాపాటవాల్లో ప్రతిభను కనబరిస్తే, అంతర్గాడే యవనిక మీద హిమలయాలను అధిరోహించి జండాలా ఎగురుతున్నాయి. అందుకు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నిరంతర కృషి, దీక్ష తప్ప మరొకటి కాదు.

2014-15 ప్రాంతంలో తెలంగాణ ఆవిర్భావం తర్వాత గురుకులాలు వేసవి శిభిరాన్ని నిర్వహించాయి. ఆటలు, చదువుతో పాటు సృజనాత్మక రచనను కూడా అందులో చేర్చి విద్యార్థులకు రచనా రంగంవైపుకు చూసేలా ఆ కార్యశాలలు దోహదం చేశాయి. విషయ నిపుణునిగా నేనూ ఆ కార్యశాలలో భాగస్వామ్యం అయ్యాను. అటు తరువాత విద్యార్థులు రాసిన రచనలను ఎంపిక చేసి వారికి వేల రూపాయల బహుమతులను కూడా అందించింది. గురుకుల విద్యాలయాల సంస్థ. ఇదే గురుకులాలలో మేడ్చల్ ఇతర ప్రాంతాలలో జరిగిన పలు కార్యశాలల్లో కూడా నేను పాల్గొన్నాను.

యివ్వాళ్ళ డా॥ సంధ్యాదీప్తి ఫోన్ రావడం ఆ జ్ఞాపకాలను గుర్తు చేయడమే కాక నన్ను ఆశ్చర్య ఆనందాలలో ముంచింది. కారణం ఒకేసారి గురుకుల కళాశాల నిజామాబాద్ నుండి పదికి పైగా పుస్తకాలు రావడం, అవన్నీ మన చిన్నారులు రాసినవి కావడం, బాల వికాస కార్యకర్తగా నాకు యింతకు మించిన ఖ్షీ మరొకటి లేదు.

కథ, కవిత, గేయం, జీవితకథ, ఆత్మకథ హైకూ వంటి అనేక ప్రక్రియల రూపాల్లో పుస్తక చిన్నారులు రచనలు చేయడం, వాటిని పుస్తక రూపంలో చూడడం గొప్ప సందర్భం. రెండు పుస్తకాలు నా చేతికి అందాయి. అవి సిరిగిరి శ్రీజ రాసిన 'చిన్నితల్లి కోరిక'. తన కుటుంబ కథను (లేదా) తన తండ్రి కథను తన ఆత్మకథగా రాసింది. శ్రీజ మనకు ఆత్మకథలు, జీవిత కథలు అనగానే గాంధీ, వివేకానంద, అంబేద్కర్ వంటి మహా పురుషులు గుర్తుకు వస్తారు. కానీ తన కథను రేపటి తరం కోసం శ్రీజ రాయడం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టడమే.

ఒక సాధారణ కుటుంబ చరిత్ర లేదా కథ శ్రీజ ద్వారా వేలాది మందికి చేరబోతోంది. చేరడమే కాదు "మన చరిత్రను మనమే రాసుకోవాలి" సామాన్యుల చరిత్రే 'చరిత్ర' కావాలి. అన్న అనేక మంచి ఆలోచనలకు ఇదే అక్షర రూపాలు మరి.

తన తాత, తండ్రి బాల్యం మొదలుకొని ఉమ్మడి కుటుంబపు బరువు బాధ్యతలు, పెండ్లిళ్ళు, పేరంటాలు, పురుడులు, పుట్టెంటికలు అనేక అంశాలను నిర్వర్తిస్తున్న కుటుంబ పెద్ద ఎత్తుకుంటున్న బరువు బాధ్యతలను చిన్నారి శ్రీజ చెప్పడం తన 'నాలో పరిశీలనకు' తన తండ్రి నిర్వర్తిస్తున్న బాధ్యతల పట్ల తనకున్న అవగాహనకు నిదర్శనంగా నిలుస్తాయి.

ముగుంపులో శ్రీజ తన జీవితంలో ఒక కొడుకుగా, ఒక తమ్ముడుగా, ఒక అన్నగా, ఒక తండ్రిగా, ఒక భర్తగా తాను మంచి పేరు తెచ్చుకున్నాడు. అని రాయడంలో శ్రీజకు తన హీరో అయిన తండ్రి పట్ల ఉన్న ప్రేమ గౌరవం ఆయన తన తండ్రి కావడం అనే "గర్వం" కనిపిస్తుంది.

తన కథలాంటిదే అందరి కథ. తన తండ్రి లాగే బహుజనుల జీవితాలు, బరువులు, బాధ్యతలు వాటన్నింటికీ కావ్య గౌరవం కలిగించింది శ్రీజ. చిరంజీవి శ్రీజకు నా అభినందనలు. ఈ చక్కని కార్య ప్రణాళికకు సంపాదకత్వం వహిస్తున్న డా॥ సంధ్యాదీప్తి గారికి "దిల్ సే ముబారక్‌బాథ్" అందుకు అణువైన వాతావరణాన్ని ఏర్పరిచిన కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్ ఐ.ఏ.ఎస్. గారికి అభినందనలు, నమస్సులు.

జయహో! బాల సాహిత్యం!

**డా. పత్తిపాక మోహన్**
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి యువ విశిష్ఠ సాహిత్య పురస్కార గ్రహీత
ఆఫీసర్ ఇంచార్జ్, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా, బెంగళూరు.

CHIEF EDITOR:

Dr. K. Sandhya Deepthi

# Editor's Acknowledgement

My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN and also bringing out the printed version of the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programmes at the college.

I thank the esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of the student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement.

My heartfelt thanks to Telangana's most loved Children's Literature writer Dr. Pattipaka Mohan, Kendra Sahitya Academy Children's Literature Awardee for writing an intriguing foreword to this work. His continued passion towards literature, especially to enter the immaculate universe of the child—the child who dwells in all of us—is admirable without exception.

My deep gratitude goes to Sri. D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to creating an extensive creative expression among students — also for the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad



*This Book is Dedicated to My father*

Sirigiri Srija

# శ్రీనివాస్ జన్మించడం

అనగనగా ఒక చిన్న పల్లెటూరు. ఆ ఊరి పేరు "వడ్యట్". ఆ ఊరిలో ఎల్లయ్య, బొందమ్మ అనే దంపతులు నివసించేవారు. వీరిది బాల్యవివాహం. నాటికాలపు వివాహం కాబట్టి పెళ్లైన సంవత్సరం వరకు ఇద్దరు కనీసం మాట్లాడుకోలేదు. వివాహం అయిన కొన్ని సంవత్సరాలకి వీరికి మొదటి సంతానంలో కూతురు జన్మించింది. వీరి కూతురు పేరు "రాజవ్వ". కూతురు పుట్టడంతో ఇంట్లోవారు, చుట్టూ పక్కన వారు కొడుకు జన్మించలేదు అని సూటిపోటి మాటలతో ఎల్లయ్య, బొందమ్మలను ఎగతాళి చేశారు. ఇవన్నీ చూసి భరించలేక ఎల్లయ్య తాగడానికి, తిరగడానికి అలవాటు పడ్డాడు. అంతేకాకుండా బొందమ్మని కొట్టడం, ఇంట్లో వాళ్ళని పట్టించుకోకపోవడం. ఇలా ఎల్లయ్య ప్రవర్తన చూశాక కూడా బొందమ్మ తన ఇంటిని తన కష్టంతో ముందుకి నడిపించింది.



ఇంతలో బొందమ్మకు రెండవ సంతానంలో పుత్రుడు అనగా "గంగాధరుడు" జన్మించాడు. బొందమ్మ ఆనందానికి అవధులు లేవు తన కష్టాలు అన్నీ తీరిపోయాయి. అని అనుకునేలోపే బొందమ్మకు ఒక చెడు వార్త వినిపించింది. తన పుత్రుడు గంగాధరుడు బావిలో పడి చనిపోయాడని. ఇది విన్న ఎల్లయ్య, బొందమ్మలు కన్నీటి శోకంలో మునిగిపోయారు. బొందమ్మకి మళ్ళీ కష్టాలు అవే మాటలు ఎదురయ్యాయి. మూడవ సంతానంలో కూతురు "లక్ష్మి", నాలుగవ సంతానంలో "శారద", ఐదవ సంతానంలో "కమల" ఇలా వరుసగా కూతురులు పుట్టడం వల్ల ఇంట్లో బొందమ్మను కొట్టడం, తిట్టడం వంటివి జరిగాయి. బొందమ్మ వాళ్ళ అత్తమ్మ తన కొడుక్కి మరో వివాహం చేద్దాం అని నిర్ణయించుకున్నారు. ఇన్నీ జరిగినా తన ఓర్పుని కోల్పోలేదు బొందమ్మ. ఇలా తనని ఎందరు ఎన్ని మాటలు అన్నాకాని బొందమ్మ ఏ మాత్రం భయపడకుండా తన పనిని తాను చేసుకుంది. బొందమ్మ ఐదవ గర్భినిగా ఉన్న చాలా కరువు వచ్చింది. వర్షాలు లేక పంటలు పండలేదు. అయిన కూతురులకి తినడానికి అన్న కావాలి అని రోజుకి 100 చాపలకి పైగా తయారుచేసి ఊరికి దూరంగా వెళ్ళి వాటిని అమ్మేసి వచ్చిన డబ్బుతో 8 సంచుల వరి కొని తన కూతుర్ల ఆకలి తీర్చింది. తనకి కొడుకు పుట్టాలని బొందమ్మ మొక్కని దేవుళ్ళు లేరు. తనకి పుత్రుడు జన్మించాలని ఎన్నో నోములు నోచింది. చివరిగా తన ఆరవ గర్భంలో పుత్రుడు జన్మించాడు. విచిత్రం ఏంటంటే ప్రసవం తానే చేసుకుంది. దీన్ని బట్టి చూస్తే బొందమ్మను కనీసం తన ప్రసవ సమయంలో కూడా ఎవరు పట్టించుకోలేదు. చివరికి తన భర్త కూడా పట్టించుకోలేదు. తన పుత్రడి పేరు "శ్రీనివాస్" . శ్రీను 1983



ఏప్రిల్ 14వ తేదీన జన్మించాడు. వెంకటేశ్వరుల స్వామి అనుగ్రహంతో తనకు కుమారుడు జన్మించాడు. అని శ్రీనివాస్ అని నామకరణం చేశారు. పుత్రుడు జన్మించాడని ఎల్లయ్యకి చెప్పారు. ఇది విన్న ఎల్లయ్య ఊరంతా నంబరాలు చేశాడు. అందరితో తనకి కొడుకు పుట్టాడు అని గర్వంగా చెప్పుకున్నాడు. శ్రీ న ం



పుట్టిన 11వ రోజున ఎల్లయ్యకు 'సెడుగు' అనే పాము కాటువేసింది. అప్పుడు ఎల్లయ్య దగ్గరకు ఎవరు రాలేదు. బొందమ్మ బాలింతగా ఉన్నా పాములు పట్టే అతన్ని తీసుకువచ్చి ఎల్లయ్యకు మందు ఇప్పించింది. ఆ మందు రోజు రాత్రి తాగించాలని ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపింది. తన భర్తని బ్రతికించుకుంది. తరువాత ఏడవ సంతానంలో కూతురు "ఇంద్ర" జన్మించింది. ఇప్పుడు ఎల్లయ్య బొందమ్మలకు సంతానం : రాజవ్వ, లక్ష్మి, గంగాధరుడు, శారద, కమల, శ్రీనివాస్ మరియు ఇంద్ర. ఇందులో గంగాధరుడు చనిపోయాడు. అంటే మొత్తం ఐదుగురు కూతుర్లు ఒక కుమారుడు.

# శ్రీనివాస్ బాల్యం

శ్రీనివాస్ బాల్యంలో చాలా అల్లరి చేసేవాడు. ఎక్కడికి వెళ్ళినా ఎవరిని అడిగినా ఎల్లయ్య కొడు శ్రీను గాలీ అని మారుమోగిపోతుండేది. శ్రీను స్కూల్‌కి కూడా వెళ్ళకపోయేవాడు. స్కూల్‌కి వెళ్ళమని ఎంత చెప్పినా, ఎంత కొట్టినా శ్రీను మాత్రం బడికి వెళ్లలేదు. ఒకవేళ స్కూల్‌కి వెళ్ళినా తన బస్తా, సద్ది డబ్బా అక్కడే వదిలేసి ఆటలు ఆడుకోవడానికి వేళ్ళేవాడు. శ్రీను గోలీలు, డిక్కీలు, కోతికొమ్మచ్చి, పరుగుల పోటీలలో ముందు ఉండేవాడు. తాను ఎంత అల్లరి చేసిన, తన అక్కలతో చాలా ప్రేమగా సరదాగా ఉండేవాడు. ఎల్లయ్య, బొందమ్మ రోజూ ప్రొద్దున పనికి వెళ్ళేవారు. ఇంట్లో మొత్తం పనంతా అందరు కలిసి చేసుకునేవారు. తన బాల్యంలో ఒక సంఘటనలో శ్రీను ఎప్పుడు రోడ్డుకి చివర్లో ఉండే కరెంట్ స్తంభానికి ఉండే ట్యూబ్‌లైట్‌కి రాళ్ళను వేసి వగలగొట్టేవాడం. ఆ అధికారులు పెట్టడం శ్రీనివాస్ పగలగొట్టడం జరుగుతుండేది. ఇలాగే ఒక రోజు బండ వేసేటప్పుడు ఆ బండ వెళ్ళి ఒక అమ్మాయి తలకు తగిలింది. ఆ



ఉపాధ్యాయునితో శ్రీనివాస్

అమ్మాయి వాళ్ళ తల్లిదండ్రులు శ్రీను వాళ్ళ ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలియని ఎల్లయ్య శ్రీను కోసం ఊరంతా గాలించాడు. కాని శ్రీను ఎక్కడ దొరకలేదు. ఎందుకంటే శ్రీను రోజంతా వాళ్ళ ఇంట్లో ఉన్న సజ్జపైనే ఉన్నాడు. ఎల్లయ్య కోపం తగ్గిన తరువాత ఆ సజ్జపై నుండి దిగాడు. ఇలాగే శ్రీనుని ఏ తప్పు చేసినా శ్రీను అక్కలు  వాళ్ళ నాన్న నుండి ఇలాగే కాపాడుతూ ఉండేవారు. మరో సంఘటనలో తాను ఎప్పటిలాగానే తన బస్తాను, సద్దిని బడిలోనే వదిలివెళ్ళాడు. కాని శ్రీను బయటికి వచ్చాక తనకి ఆకలి వేసింది. బడికి వెళ్ళలేడు, ఎందుకంటే మాస్టర్ కొడతాడని, అలా అని ఇంటికి కూడా వెళ్ళలేదు వెళితే నాన్న కొడతాడని, స్నేహితుల ఇంటికి వెళ్ళాడు  వాళ్ళు లేకపోయేసరికి తిరిగి వచ్చాడు. దుకాణానికి వెళదాం అని అంటే డబ్బులు లేవు, అలా తను ఆకలితో ఆరోజ సాయంత్రం వరకు బాధపడుతూ ఉన్నాడు. ఆరోజు శ్రీనుకి ఆకలి బాధ అంటే ఏమిటో అలాగే అన్నం విలువ తెలిసింది. ఒకరోజు శ్రీను బయటకి వచ్చి డిక్కిలు ఆడుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఎల్లయ్య శ్రీను కోసం వస్తే అక్కడి నుండి పరిగెత్తాడు. అలా తను వాళ్ళ నాన్నను ఊరంతా పరిగెత్తించాడు. ఇంతగా శ్రీను అల్లరి చేశావాడు. శ్రీనుని చూసిన వారంతా తనని 'నువు బాగుపడవు' అని తిట్టేవారు. శ్రీను ఇంతగా అల్లరి చేసినా, ఏ రోజు బడికి వెళ్ళకపోయినా గాని శ్రీను తన 10వ తరగతి పరీక్షలో 317 మార్కులతో స్కూల్‌కి రెండవ స్థానంలో నిలిచాడు. తన పరీక్షలు అయిపోగానే తన తండ్రికి పక్షవాతం వచ్చింది. దవాఖానలో చేర్పించారు. కాని వైద్యం కోసం డబ్బు కావాలి.

ఎవరిని అడిగిన లేవు అని చెప్పారు. అయితే తనకి వచ్చిన స్కాలర్‌షిప్ డబ్బుతో, ఇంకా తనే ఉదయం 4.00 గంటల నుండి చల్లటి చలిలో పనికివెళ్ళేవాడు. అలా తాను పని చేసి డబ్బులు సంపాదించి తన తండ్రిని చావుబ్రతుకుల్లో నుండి బ్రతికించుకున్నాడు.

శ్రీను, వాళ్ళ నాలుగవ అక్క ఇద్దరు సినిమాలు ఎక్కువగా చేసేవారు. ఇంట్లో టి.వి లేకపోవడంతో పటేలు వాళ్ళ ఇంటికి వెళ్ళి చూసేవారు. అక్కడే కాకుండా సినిమాహాల్‌కి వెళ్ళేవారు. ఇద్దరు కలిసి బర్రెలు మేపడం, తోటలో పని చేయడం వంటివి చేసేవారు. శ్రీనుకి చదువు విలువ తెలియక, ఎవరు చెప్పేవారు లేక చదువుపై అశ్రద్ధ చూపించేవాడు. అలా తన ఇంటర్‌మీడియట్ మధ్యలోనే చదువు ఆపేసాడు.

శ్రీను తన అక్కల దగ్గర నుండి ప్రమాణం తీసుకున్నాడు. అది ఏంటంటే ఇంట్లో కాని, కుటుంబంలో కాని, ఎన్ని గొడవలు వచ్చినా, వాళ్ళు మాత్రం జీవితం మొత్తం విడిపోవద్దు అని, అందరు కలిసి ఉండాలి అని అనుకున్నారు.

ఇలా శ్రీనివాస్ బాల్యం కష్టాలు, సుఖాలు, ప్రేమ అప్యాయతలు మరియు గుణపాఠములతో గడిచిపోయింది.

## శ్రీనివాస్ మరియు వాళ్ల అక్కల వివాహములు

**మొదటి అక్క వివాహం :**

శ్రీనివాస్ వాళ్ళ పెద్ద అక్క అయిన "రాజవ్వ" తన చిన్నతనంలోనే అంటే రాజవ్వ 9వ ఏట, ఇంట్లో తన తల్లికి కూడా తెలియకుండా ఆనంద్‌తో వివాహం చేసాడు ఎల్లయ్య. ఈమెకి మొదటి సంతానంగా పుత్రుడు జన్మించాడు. పేరు "రమేష్". ఆనంద్ కుటుంబసభ్యులతో చాలా సరదాగా ఉండేవాడు. రాజవ్వ రెండవ సారి గర్భినిగా ఉన్నప్పుడు తన భర్త కరెంట్ షాక్‌తో చనిపోతాడు. కుటుంబం మొత్తం కన్నీటిలో మునిగిపోయింది. తరువాత కొద్దికాలం పాటు శ్రీను తన తల్లిదండ్రులను రాజవ్వని చూసుకున్నారు. రాజవ్వ తన కష్టంతో తన పిల్లలని పెంచి పెద్ద చేసింది. ఇప్పుడు రాజవ్వకు ఇద్దరు కుమారులు. వారి పేర్లు రమేష్, మహేష్.

**రెండవ అక్క మరియు మూడవ అక్క :**

శ్రీను వాళ్ళ రెండవ అక్క లక్ష్మి మరియు మూడవ అక్క శారద ఇద్దరి వివాహాలు ఒకేసారి ఒకే మండపంలో జరిగాయి. ఒకేసారి జరగడం వల్ల ఉన్న తోట, బర్రెలు అమ్మేసారు. కొన్ని బాకీలు కూడా చేసారు. రెండవ అక్కకి కిరణ్‌తో అలాగే మూడవ అక్కకి ప్రసాద్‌తో వివాహం జరిగింది. వీరిద్దరిది కూడా బాల్యవివాహమే. లక్ష్మి, కిరణ్‌కి ఇద్దరు పిల్లలు ఒక కుమార్తె, కుమారుడు. పేర్లు రవీణ, శివకుమార్. అలాగే శారద, ప్రసాద్‌లకి ఇద్దరు పిల్లలు వీరికి కూడా ఒక కుమార్తె, కుమారుడు పేర్లు ప్రశాంత్, వీణ.

**నాలుగవ అక్క వివాహం :**



నాలుగవ అక్క వివాహం

నాలుగవ అక్క వివాహం రమేష్‌తో జరిగింది. కమలని ఊరిలోనే ఇచ్చారు. ముందు జరిగిన వివాహాల వల్ల అయిన బాకీలు తీర్చడానికి ఎల్లయ్య విదేశానికి వెళ్ళాడు. ఎల్లయ్య అక్కడ ఉన్నప్పుడు కమల వివాహం శ్రీను, తన తల్లి అయిన బొందమ్మ జరిపించారు. అప్పుడు శ్రీను వయసు 14 సంవత్సరాలు. అంతచిన్న వయసు లోనే పెళ్ళి బాధ్యత ను తీసుకున్నాడు. కమల, రమేష్‌కి ఇద్దరు పిల్లలు పేరు మేఘన, రిత్విక్‌తేజ్.

**చెల్లెలి వివాహం :**



శ్రీను వాళ్ళ చెల్లెమ్మ ఇంద్ర. ఇంద్రని మేనవాళ్ళకి ఇచ్చి వివాహం చేసారు. మళ్ళీ తన తండ్రి ఇంట్లో ఎవరికి

చెప్పకుండ వివాహం చేస్తా అని మాట ఇచ్చి వచ్చాడు. ఇంట్లో ఎవరికి ఇష్టం లేకపోయిన ఇంద్రని, నర్సయ్యకు ఇచ్చి వివాహం చేసారు. వీరికి ఇద్దరు పిల్లలు ఒక కుమార్తె ఒక కుమారుడు. పేర్లు కావేరి, సాయికుమార్.

# శ్రీనివాస్ ప్రేమ వివాహం



అక్క, చెల్లెల్ల వివాహాలు అన్నీ అయిపోయాక చదువుని మధ్య లోనే ఆపేశాడు. కాబట్టి RMP డాక్టర్ గా పని నేర్చుకు న్నాడు. ఆ పని మొత్తం వచ్చాక ఊరికి దూరంగా వేరే ఊరికి ఒక్కడే వెళ్ళి అక్కడ పని చేసాడు. ఒకరోజు ఎల్లయ్య, బొందమ్మ శ్రీనివాస్‌ని చూడడానికి అక్కడికి వెళ్ళారు. వాళ్ళు తిరిగి వెళ్ళే రోజుకి ముందు రోజున రాత్రి శ్రీను పడుకున్నాడని అనుకుని ఎల్లయ్య తన కొడుకు చాలా కష్టాలు పడుతున్నాడు, ఇంటికి దూరంగా ఉంటున్నాడు అని ఏడ్చాడు. అది విన్న శ్రీను చాలా బాధపడ్డాడు. శ్రీను ఈ సంఘటన తన జీవితంలో మరిచిపోలేదు. అలాగే శ్రీను ఇంట్లో బాకీలు అన్నీ తీర్చడానికి తను రోజు కారంతో అన్నం తిని పైసాపైసా కూడబెట్టి ఇంటికి డబ్బులు పంపించేవారు. అలా బాకీలు అన్ని తీరిపోయాక తన మరదలు అయిన శైలజని ప్రేమించాడు. శైలజ తన అక్కలని తన

కుటుంబాన్ని బాగా చూసుకుంటుందని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని శ్రీను తన తల్లిదండ్రులకి చెప్పాడు. అయితే వాళ్ళు వెళ్ళి శైలజ వాళ్ళ తల్లిదండ్రులని అడిగారు. వారు వివాహం చేయడానికి ఒప్పుకోలేదు. ఎందుకంటే శ్రీను చిన్నతనం నుండి అల్లరి చేసినందుకు తనకి బాధ్యత లేదు అని అనుకున్నారు. చివరికి అందరు కలిసి ఒప్పించారు. నిశ్చితార్థం అయినా కూడా చాలా మంది వివాహం ఆపడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు.

శ్రీనుకి నిశ్చితార్థం అయిన సంవత్సరం వరకు వివాహం కాలేదు. అయినా కాని శ్రీను వాళ్ళ అక్కలు ఇంటికి వస్తే శ్రీను, శైలుని తన ఇంటికి తీసుకువెళ్తుండేవాడు. అది నచ్చని తన తల్లి శైలుని కొడుతూ ఉండేది. 2003 మే 4వ తేదీన ఉదయం 4.30 ని॥ వీరిద్దరికీ వివాహం జరిగింది. శ్రీనివాస్ శైలజకి ఇద్దరు పిల్లలు పేర్లు శ్రీజ, శివబాలాజీ.

# శ్రీనివాస్ పిల్లల జననం



శైలజ కి పెళ్ళి అయిన కొన్ని నెలలకు గర్భిణి అయిన శైలజని శ్రీను కంటికిరెప్పలా చూసుకునేవాడు. శైలజని ఏ ఒక్క పని కూడా చేయనివ్వలేదు. శ్రీనుకి ఆడపిల్లలు అంటే చాలా అంటే చాలా ఇష్టం. ఎక్కడ ఏ చిన్న ఆడపిల్ల కనిపించినా వాళ్ళతో చాలా ఆడుకునేవాడు. అలా తనకి కూతురు కడుపులో ఉన్నప్పుడే తన కుతురుకి శ్రీజ అనే పేరు పెట్టాలనుకున్నాడు. శ్రీ అనే అక్షరం తన పేరులో మొదటి అక్షరం అలాగే జ అనే అక్షరం తన భార్య పేరులో చివరి అక్షరాన్ని తీసుకుని పేరు పెట్టాడు. తాను తన కూతురి కోసం ఎంతో ఆత్రతుగా ఎదురుచూస్తున్నాడు. కాని శ్రీజ తొమ్మిది నెలలు అయినా పుట్టలేదు. దానితో అందరు కంగారు పడ్డారు. శైలజని దవాఖానలో చేర్పించారు. ఆ తర్వాత శైలజకి సెలైన్ పెట్టి పురిటినొప్పులు వచ్చేలాగా చేసి



ఆపరేషన్ చేయించారు. అప్పుడు శ్రీజ మే 11వ తేదిన 2004లో జన్మించింది. కూతురు పుట్టింది అన్న సంతోషంలో శ్రీను హాస్పిటల్‌లో ఉన్న వాళ్ళకి ఘనంగా సంబరాలు చేశాడు. శ్రీను ఎప్పుడు ఎక్కువ సమయం తన కూతరితో గడిపేవాడు. శ్రీజని ఎత్తుకునేవాడు. శ్రీజ ఏం అడిగిన కాదు అని అనేవాడు కాదు. అలా తన కూతురుని పంచప్రాణాలుగా చూసుకునేవాడు. అసలు శ్రీజని ఎవరు ఏమి అన్న శ్రీనుకి చాలా కోపం వచ్చేది. వాళ్ళ మీద అరిచేవాడు. చివరికి శైలుని కూడా. శ్రీజని ఏం అన్నా ఊరుకునేవాడు కాదు. తర్వాత రెండవసారి శైలజ గర్భిణిగా ఉన్నప్పుడు కూడా తనకి కూతురు కావాలని అనుకున్నాడు కాని అప్పుడు శైలజ అనారోగ్యానికి గురైంది. చాలా దవాఖానాలలో చూయించారు. రక్తం చాలా తక్కువ అయింది.



అందరు చాలా బాధపడ్డారు. అలా శైలజకి పురిటి నొప్పులు మొదలు అయినాయి. సోమవారం హాస్పిటల్‌కు తీసుకువెళ్ళే దారిలో స్మశానంలో పుత్రుడు జన్మించాడు. స్మశానంలో జన్మించాడు అందులో సోమవారవం కాబట్టి తన పుత్రునికి శివబాలాజీ అని నామకరణం చేశారు. శ్రీన తన పిల్లలను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. అందులోను కూతురు అంటే చాలా పిచ్చి. తన కూతరికి కోసం ప్రాణం ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉంటాడు శ్రీను. పిల్లలు అంటే శ్రీనుకి, శైలుకి పంచప్రాణాలు. పిల్లలకి ఏ లోటు లేకుండా పెంచుతున్నారు.

## పండుగలు మరియు కుటుంబాన్ని చూసుకోవడం

ఇంట్లో ఏ చిన్న పండుగ జరిగినా, వచ్చిన వారంతా కలిసి ఆ పండుగని ఘనంగా జరుపుకునేవారు. కుటుంబంలో అందురు ఐకమత్యంగా, ప్రేమతో ఉంటారు. శ్రీను కుటుంబాన్ని జాగ్రత్తగా అలాగే ఎవరికి ఏ లోటు రాకుండా చూసుకునేవాడు. ఎవరికి ఏ అవసరం వచ్చినా శ్రీనివాస్ దానిని తీర్చువాడు. కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఎటువంటి డబ్బు సమస్య వచ్చినా అందరు కలిసి ఆ సమస్యను పరిష్కరించేవారు. అలాగే శ్రీను, శైలు ఇంట్లో ఉన్న వారందరిని చాలా ప్రేమగా చూసుకుంటారు. శైలు అయితే అందరికి ఏం కావాలన్న చేసిపెడుతూ ఉండేది. ఇంట్లో పనంతా తానే చేసుకుంటుంది. ఎవరికి ఏ చిన్న పని కూడా చెప్పేది కాదు. చాలా ప్రేమగా చూసుకుంటుంది. శ్రీను శైలుని ఎంత ప్రేమతో పెళ్ళి చేసుకున్నాడో దాని కన్నా ఎక్కువగా తన కుటుంబాన్ని చూసుకున్నది శైలు. ఇవే కాకుండా వనభోజనాలకు వెళ్ళినపుడు అక్కడ అందరు ఒక పెద్ద చెట్టు కింద కూర్చుని వంటలు చేసుకుని అందరు కలిసి తినేవారు. పిల్లలకి మాత్రం శ్రీనునే తినిపించేవాడు. ఇంట్లో ఎలాంటి పండుగలు వచ్చినా దసరా, దీపావళి, సంక్రాంతి, రాఖీ ఇలాంటివి వస్తే అందరూ ఒకే దగ్గరికి వచ్చి ఆ పండుగని జీవితాంతం గుర్తుండిపోయేలాగా జరుపుకుంటారు. ఓ రాఖీ పండుగకి గుర్తుండిపోయేలా కట్నం కింద ప్రతీ అక్కకి 50,000 ఇచ్చాడు. అలా తన అక్కలను ఎంత బాగా చూసుకుంటాడో, అక్కలు అందరూ

కూడా శ్రీనుని చాలా బాగా చూసుకునేవారు. శ్రీను వాళ్ళ అక్కలకు ఎలాంటి ఆపద వచ్చినా శ్రీను అక్కడ ఖచ్చితంగా ఉండేవాడు. శ్రీను తన కుటుంబాన్ని ఎంత చూసుకున్నా, ఎంత ప్రేమించినా శైలు దానికి మించి తన కుటుంబాన్ని చూసుకుంది. అలాగే ఇంట్లో ఉన్న పిల్లలను చాలా బాగా చూసుకునేది. ఆ పిల్లలంతా కూడా శ్రీను, శైలులను చాలా ప్రేమిస్తారు మరియు గౌరవిస్తారు. ఎల్లయ్యను ఎవరైతే బంధువులు ఆడపిల్లలు పుట్టారని ఎగతాళి చేసారో వారే ఈ కుటుంబాన్ని చూసి ఆశ్చర్యపోయేలా వీరు కలిసిమెలిసి ఉంటున్నారు. ఇలా తన కుటుంబాన్ని చూసుకుంటారు.

## శ్రీనివాస్ సమస్యలు

శ్రీనుకు చిన్ననాటి నుండి చాలా సమస్యలు ఎదురుకున్నాడు. కాని తను రామన్నపేట్‌లో ఉన్నప్పుడు డాక్టర్ పని మీద చాలా బాగుపడుతున్నాడని ఆ ఊర్లో ఉన్న కొంతమంది జనాలు చూసి తట్టుకోలేపోయారు. వారంతా కలిసి శ్రీను ఊరిలో లేనప్పుడు ఫోన్ చేశారు. శ్రీను కాల్‌లిఫ్ట్ చేయకపోయేసరికి, ఆ వంకతో ఊరిలోకి వచ్చాక తనని పిలిపించి అందరు కలిసి గొడవపడ్డారు. శ్రీనుని కొట్టారు కూడా అక్కడ శ్రీనుకి ఒక్కరు కూడా తన తరుపున లేరు ఎందుకంటే అది తన సొంత ఊరు కాదు కాబట్టి ఈ విషయం తెలిసిన తన బావలు మరుక్షణమే ఆ ఊరికి వెళ్ళి ఆ గొడవ ఆపి శ్రీనుని ఆ ఊరి నుండి తీసుకువచ్చారు. అలా తను ఏ తప్పు చేయకపోయిన కాని శ్రీను ఆ సమస్యను ఎదురుకున్నాడు. తరువాత పిల్లలను, భార్యను వడ్యట్‌కి తీసుకువెళ్ళాడు. మళ్ళీ అక్కడ కూడా అవే కష్టాలు. శ్రీను దగ్గర 500 రూపాయలు మాత్రమే ఉన్నాయి. అప్పుడు శ్రీనుకి డబ్బు విలువ తెలిసివచ్చింది. విదేశాలకు వెళ్ళాలని అనుకున్నాడు కాని భార్య పిల్లలను తన కుటుంబాన్ని విడిచి ఉండలేక ఆ ఆలోచనను మార్చుకున్నాడు. మళ్ళీ మూడు నెలలు కష్టాలతో జీవించారు. శ్రీన తన భార్య పిల్లలతో మూడు నెలల తరువాత "శెట్‌పల్లి" అనే గ్రామానికి వెళ్ళారు. కుటుంబంతో అక్కడ తన కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. ఇది శ్రీను తన జీవితంలో ఎదుర్కొన్న పెద్ద సమస్య మరో సంఘటనలో శ్రీను తనకి 34 సంవత్సరాలు

ఉన్నప్పుడు పెద్ద ప్రమాదం జరిగింది. అప్పుడు తనకి మోకాలు లోపల లిగ్మెంట్ పగిలిపోయింది. ఆపరేషన్ చేశారు. శ్రీను ఆ నొప్పిని భరించలేకపోయాడు. అదే సమయంలో తన భార్యకి కిడ్నీలో రాళ్ళు అయినాయి. అప్పుడు ఇంట్లో ఎవరూ లేరు, వాళ్ళకి పని చేయడానికి అయితే తన కూతురు హాస్టల్‌లో ఉంటుంది. తన కుమారుడూ అంతా చూసుకున్నాడు. అలాగే కుటుంబసభ్యులు కూడా చూసుకున్నారు. ఇన్నీ జరిగినా అంత పెద్ద ఆపరేషన్ అయినా శ్రీను పదిహేను రోజుల్లో మళ్ళీ పనికి వెళ్ళాడు. ఎందుకంటే తన పిల్లలకి ఏదో చేయాలి అన్న తపన. శ్రీనుకి అంతటి ప్రేమ బాధ్యతలు ఉన్నాయి.

# పేరు, ప్రతిష్ఠలు

శ్రీనుని వడ్యాట్‌లో అందరు గౌరవిస్తారు. అలాగే ఇష్టపడతారు. ఎందుకంటే తను జీవితంలో చాలా మంచి పనులు చేశారు. అలాగే అక్కలను చాలా బాగా చూసుకున్నాడు. ఇంత పెద్ద కుటుంబాన్ని చాలా జాగ్రత్తగా చూసుకున్నాడు. కాబట్టి శ్రీనుని అందరు గౌరవిస్తారు. తన తల్లిదండ్రులను కూడా చాలా ప్రేమగా చూసుకుంటాడు. ఇప్పటి సమాజంలో శ్రీను లాంటి వారు చాలా తక్కువ మంది ఉంటున్నారు. అలాగే శ్రీను వ్యక్తిత్వం, తను మనుషులతో ఉండే విధానం అలాగే ఇతరులతో మాట్లాడేవిధానం అందరికి నచ్చుతుంది. శ్రీను మాటను అందరు గౌరవిస్తారు. ఊరిలోని సంఘంలో కూడా శ్రీను ఎప్పుడు న్యాయమే మాట్లాడుతాడు. తన వాళ్ళు తప్పు చేసిన వారి తరుపున మాట్లాడడు. అలాంటి వ్యక్తిత్వం ఉండడంతో శ్రీనుని తన ఊరిలో చాలా మంచి పేరు వచ్చింది. ఏ జనాలైతే శ్రీనుని "బాగుపడవు" అని అన్నారో వారే శ్రీనుని చూసి నేర్చుకోండి శ్రీను లాగా ఉండాలని చెప్పారు. అంతటి పేరు తెచ్చుకున్నాడు శ్రీను. అలాగే ఎల్లయ్యకు కూడా చాలా మంచి పేరు, ప్రతిష్ఠలు ఉన్నాయి. వాటికి ఏ కొంచెం కూడా తీసిపోకుండా తన తండ్రికి పేరు పెంచాడు కాని ఎన్నడు కూడా తన తండ్రికి చెడ్డ పేరు తీసుకురాలేదు. ఎవరైనా ఇలాంటి కొడుకు ఉండాలి అని అనుకుంటారు కదా!

# కూతరు చదువు మరియు బాల్యం



శ్రీనుకి తన కూతురు అంటే ఎంత ఇష్టమో మనకి తెలిసిందే. తన కూతురి కోసం ఎంతటి పని చేయమన్నా చేస్తాడు. ఎంత కష్టమైన పని వచ్చినా చేస్తాడు. తన కూతురుని రామన్నపేట్‌లో ఉన్నప్పుడు భీంగల్‌లో ఉన్న స్కూల్ లో చేరిపించాడు. అక్కడ శ్రీజ నర్సరీ, L.K.G, U.K.G. చేసింది. శ్రీజ తన చిన్నతనం లో తనకి నడక రాలేదు. దానితో శ్రీను శ్రీజకి నడవడం వస్తే ఉపవాసం ఉంటానని దేవునికి మొక్కుకున్నాడు. ఆ ఉపవాసాన్ని ఇప్పటికి కొనసాగిస్తున్నాడు. తన కూతురి విషయంలో అంత శ్రద్ధగా ఉంటాడు. శ్రీను తన కూతరికి ప్రతిరోజు అన్నం తినిపించి తానే స్కూల్ బస్సులో ఎక్కించి వస్తాడు. తరువాత రెంజర్లలో ఉన్న "విజ్ఞాన్ మోడల్ హైస్కూల్"లో చదివించాడు.



శ్రీజ బాగా చదువుతుండేది. శ్రీజ అక్కడ తన 4వ తరగతి వరకు చదువుకుంది. (శ్రీజ అక్కడ తన 4వ తరగతి వరకు చదువుకుంది) శ్రీజ జీవితం కోసం శ్రీనుకి ఎంత కష్టంగా ఉన్నా "తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పోచంపాడ్" హాస్టల్‌లో వేసాడు. తనకి కూతురు అంటే చాలా ఇష్టం. తనని విడిచి ఉండడం శ్రీను వల్ల కాదు. అయినా కాని తన కూతురి జీవితం కోసం ఆ బాధని భరించాడు. కాని శ్రీజకి కూడా తండ్రి అంటే పిచ్చి ప్రేమ. శ్రీజ గారాబంగా పెరగడం వల్ల హాస్టల్‌లో మొదట్లో ఉండలేకపోయింది. హాస్టల్ లో అన్నంలో పురుగులు వచ్చేవి, అలాగే సౌకర్యాలు కూడా సరిగ్గా ఉండేవి కాదు. ఎప్పుడూ పాములు వచ్చేవి. అది చూసిన తన తండ్రి, శ్రీజని ఆ హాస్టల్ నుండి తీసుకువచ్చేద్దాం అని అనుకున్నాడు కాని ఆ సమయంలోనే అక్కడి ప్రిన్సిపాల్ మారాడు. ఆ ప్రిన్సిపల్ పేరు "గోలి సుదర్శన్", ఆ ప్రిన్సిపాల్ రావడం వల్ల స్కూల్ అంతా మారిపోయింది. పోచంపాడ్ స్కూల్‌ని చాలా గొప్పగా చేసాడు. ఇవి గమనించిన శ్రీను శ్రీజని అక్కడే ఉంచాలి అని నిర్ణయించుకున్నాడు. శ్రీజ కూడా హాస్టల్‌కి అలవాటు పడింది. శ్రీజ విషయంలో ప్రిన్సిపాల్ కీలక పాత్రను పోషించాడు. ప్రిన్సిపాల్ శ్రీజను ఎప్పుడూ చదువు విషయంలో ప్రోత్సాహించేవాడు. అలాగే శ్రీజకు ఏ బాధ వచ్చిన ఒక తండ్రి స్థానంలో ఉన్నాడు. తనని కూతురు లాగా చూసుకునేవాడు. అలాగే స్కూల్‌లో శ్రీజ బాగా చదవడంతో స్కూల్‌లో ఉన్న ఉపాధ్యాయులు కూడా శ్రీజకు చదువులో సహాయం చేసేవారు. ఇవి అన్నీ చూసిన శ్రీనివాస్ తన కూతుర్ని చూసి గర్వపడ్డాడు. అలాగే తన కూతుర్ని



అందరు బాగా చూసుకోవడంతో చాలా మురిసిపోయాడు. ఇలా శ్రీజని బాగా చూసుకున్న, శ్రీను తన కూతురిని వారానికి ఒక సారైన చూడడానికి వెళ్ళేవాడు. శ్రీజ టీచర్స్ మరియు ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో తాను 9వ తరగతిలో ఉన్నప్పుడు Olympaid Exam లో Science Subject లో స్వర్ణ పతాకం సాధించింది. అది చూసిన తన తండ్రి చాలా సంతోషించాడు. శ్రీజ తనకి తెలిసీ తెలియని వయస్సులో ఒక్క తప్పుడు నిర్ణయం తీసుకుంది.



అది తెలిసిన తన తండ్రి శ్రీజను హెచ్చరించకుండా ఒక స్నేహితుడి స్థానంలో ఉండి అలా చేయడం ద్వారా ఎలాంటి పరిణామాలు వస్తాయెూ, ఇలాంటి వయసస్సులో అలాంటి నిర్ణయాలు తీసుకోవడం సహజం అని చాలా సున్నితంగా నెమ్మదిగా శ్రీజకి అర్థం అయ్యేలాగా చేశాడు. అలాగే తన కూతురుని ఆ

బాధ నుండి బయటకు వచ్చే వరకు తనకి చాలా ధైర్యాన్ని ఇచ్చాడు. నా సలహా ఏంటం టే ప్రతీ ఒక్కరి తల్లిదండ్రులు ఇలాంటి సమయంలో వాళ్ళని హెచ్చరించకుండా ఆ విషయం మంచిగా స్నేహి తులలాగా చెప్తే ప్రతీ ఒక్కరికి చాలా బాగుంటుంది. ప్రతీఒక్క ఆడపిల్ల తన తల్లిదండ్రులతో తన బాధలన్నీ చెప్పుకోగలదు. ఇది నేను ప్రతి ఒక్కరి తల్లిదండ్రులకు ఇచ్చే సలహా. అప్పటి వరకు కొండంత సమస్యలాగా ఉన్న శ్రీజకు తన మాటలతో గోరంతలా మారింది. (ఎవరైన చెప్పే విధానం బట్టి వినే విధానం, అలాగే మారే విధానం జరుగుతుంది). శ్రీజ 10వ తరగతిలో ఉన్నప్పుడు వాళ్ళ నాన్న కూతురి ప్రేమ గురించి ఒక కథ రాసింది. ఆ కథ ద్వారా శ్రీజకి మంచి పేరు వచ్చింది. శ్రీను అయితే ఆ కథని చదివి ఏడ్చేసాడు. అలాగే శ్రీజ 10వ తరగతి పరీక్షలో 9.8 మార్కులతో స్కూల్‌లో మొదటి స్థానంలో నిలిచింది. అలా శ్రీనుకి శ్రీజ ప్రతిసారి మంచి పేరు తీసుకువచ్చింది. తరువాత శ్రీజ ఇంటర్‌మీడియేట్ కూడా పోచంపాడ్‌లోనే చదివినప్పుడు కూడా బాగా చదివింది. మొదటి సంవత్సరం పూర్తిచేసింది. దాని తర్వాత కరోన అనే మహమ్మారి వచ్చింది. కరోనా వల్ల శ్రీజ రెండవ సంవత్సరం ఇంటి దగ్గరే ఉండి Online Classes విన్నది. కరోన వల్ల శ్రీజ తన తండ్రి దగ్గర చాలా రోజులు ఉంది. తన తండ్రికి ఇంకా దగ్గరగా అయిపోయింది. అలా సంవత్సర కాలం గడిచిపోయింది. శ్రీజ డిగ్రీ కోసం, డిగ్రీ ప్రవేశ పరీక్ష రాసింది. అందుల శ్రీజకి 276 ర్యాంక్ వచ్చింది. సీట్ BUDVEL లో వచ్చింది. అంత మంచి కళాశాలలో వచ్చినా కూతురుని చూడకుండా ఉండలేడు

అని, ఇంకా కూతురు అనారోగ్యంతో ఉంది అని, అక్కడ నుండి దాస్‌నగర్ TSWRDC(W) కి ట్రాన్స్‌ఫర్ చేయించాడు. కరోన తగ్గినాక శ్రీజ డిగ్రీ మొదటి సంవత్సరం జాయిన్ అయింది. కరోన ఎక్కువ అవ్వడం వల్ల తల్లిదండ్రులను హాస్టల్‌కి ప్రవేశం నిరాకరించారు. నాన్నని చూడకుండా ఎప్పుడూ ఇన్ని రోజులు లేదు. శ్రీజ చాలా ఏడ్చింది. ఒక రోజు శ్రీను హాస్టల్‌కి వచ్చి తన కూతురుకి లేఖ రాసి ఇచ్చి వెళ్ళాడు.

## శ్రీనివాస్ తన కూతురికి రాసిన లేఖ :



116

బంగారు తల్లికి ప్రేమతో
వాళ్ళ పిచ్చి తండ్రి చెప్పే నాలుగు ప్రేమ మాటలు!

My Dear Second Mom!
Love you Bajjamma.

I am big fan of you.

Bajju నాకు నువ్వంటే ఎంత ప్రాణమో తెలుసా mummy-
నాకు నీకన్నా ఏ వస్తువు కాని మనుషులు కాని సమాజం కాని
ఏది ఎక్కువ కాదురా. నిన్ను ఎప్పుడు నా ఊహలకు అందనంత
ఎత్తుల్లో ఉంచాలనుకుంటానురా. నిన్ను ఎవరు ఏమి చిన్న మాట
అన్నా కాని నేను తట్టుకోలేనురా! కనీసం మీ mummy నిన్ను తిట్టినా
చివరికి పెద్ద నాకు (B.P) పెరుగుతుంది. మా అమ్మ కన్నా నాకు
నువ్వే ఇష్టం రా. నువ్వు జీవితంలో ఏ రోజు కూడ నాకు తెలిసి
బాధ పడకూడదు. ఎవరితో కూడ చెడ్డ మాటలు చెప్పించుకోకూడదు.
నా తల్లి ఎప్పుడు ఇతరులకు చెప్పే విధంగా ఉండాలి. ఎవరు
నా తల్లి గురించి చులకనగా మాట్లాడకూడదు.
Mummy నీకు తెలుసా నిన్ను చూడకుండా నేను ఇన్ని
రోజులు ఎప్పుడు లేనమ్మా. నాకు చాలా కష్టంగా ఉందమ్మా.
నీ Realga చెప్పాలంటే నా వల్ల కావటం లేదురా. బంగారం
నిన్ను చూస్తే నాకు ఎక్కడ లేని Energy వస్తుందిరా. అందుకే
నిన్ను HYD నుండి Transfer చేయించుకున్నాను. అందుకే తల్లి
కూడ నాకు నిన్ను దూరంగా ఉంచడం చేతకాలేదురా. Last Time,
Nuvvu phone చేసినప్పుడు జీవితంలో మొదటిసారి
నీతో కఠినంగా మాట్లాడాను రా. I am Realy sorry Talli
But నా Bajjamma ఎవరి ముందు తక్కువగా కనబడకూడదని
నా బాధరా తల్లి. ఎవరు ఏమనుకున్నా I Dont care talli
నువ్వెప్పుడు నా little princes రా. you know Bajju
నువ్వంటే నాకు పిచ్చి తల్లి. ఒక్కొక్కసారి అనిపిస్తుంది. అసలు
Bajju అంటే ఎందుకు ఇంత pichhi నాకు అని అప్పుడు
అనిపిస్తుంది. నా ఆశ, నా శ్వాస, నా ధ్యాస, నా మనసు
నా చిట్టి తల్లే కదా అని.
మీ mummy ని ప్రేమగా ఎందుకు చూసుకుంటానో తెలుసా
నాకు ప్రాణం అయినా నా Bajjamma ని ఇచ్చినందుకేరా
ఆ బిడ్డను అయినా ఎంత pain అయినా ఎంత Risk అయినా
(P.T.O)

ఇంకా చిన్న రోజులు అయిన నవ్వులతో కష్టపడతాను. ఎందుకంటే
నా బంగారు తల్లికి Best future Gift గా ఇవ్వాలి.

mummy నువ్వు నేనంటే ఎంత Love chestavo నాకు తెలుసురా
But mummy please నీ కంట్లో నీరు గలగల నవ్వులతో వినబడాలిరా
నువ్వు ఏడిస్తే నాకు దుఃఖం రాదు. కోపం, బాధ, ఏమి చెయ్యాలో
తెలియదు. ఎవరికి మాట్లాడాలనిపించదు. నాకు కాళ్ళు చేతులు
ఆడవు.

అదే నువ్వు నవ్వుతూ ఉంటే ఎంత కష్టమైయున. ఎంత బాధ ఉన్న
నాకు చిన్న చీమలాగా కనిపిస్తుందమ్మా
ఇంక మరు తల్లి నువ్వు ఈ Three Years complete గా
care ga ఉంటే నీకు నాకు చాలా మంచి దాశపౌంమవ్వులారవ్వా
Be strong అవ్వు నువ్వు ఏంటో నీ Talent ఏంటో నాకు తెలుసు
mummy చిన్న అవరోధాలు ఎదురయ్యే కష్టమైయున మానం
పొందించాలమ్మా

ఇంకా చాలా మాటలు చెప్పాలని ఉంది. But నువ్వు
ఈ Letter చదువుతుంటే ఏడ్చినా నేను తట్టుకోలేనమ్మా.

ఎందుకంటే చెప్పాను కదా నువ్వు నా (weekness) అని
Love you talli
నువ్వు ఈ భూమి మీద పుట్టిన తర్వాతనే నేను ఏంటో నా life ఏంటి
నా Target ఏంటో తెలుసుకున్నాను బంగారం:-

Yours loving Dad
Sri

Sriya no words
Telling my feeling
Dy.
Your my life & love
Everything in my life mummy
Love you Bajjammy
Dont cry
Talliah

~~prema padhal~~
"ప్రేమను చెప్పడానికి
మాటలతో అవసరం లేదు
ఇద్దరి మనసులు గుండె చప్పుడు
విన్నచాలు"
Sri Jayasri
Love is Never End

ఈ లేక చదివిన శ్రీజ ముందు ఏడ్చినా తర్వాత తన నాన్న చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకొని ఏడ్వడం ఆపేసి బాగా ఉంది. బాగా చదువుకుంది. వాళ్ల నాన్నకి ఎప్పుడూ మంచి పేరు తీసుకురావాలి అనే అనుకుంది. ఎంత కష్టమైన ఇష్టంగా చదువుకుంది. తన తండ్రి మళ్ళీ హాస్టల్ వచ్చినప్పుడు తిరిగి తన తండ్రికి లేక రాసి ఇచ్చింది.

## శ్రీజ తన తండ్రికి రాసిన లేఖ

My dear lovable Dad

I am your sweetheart Bajjamma, You're my king. I love you so so so much pappa. నిన్ను చాలా Miss అవుతున్నాను Dad. కాని నీకోసం హాస్టల్‌లో ఉంటా ఎందుకంటే నీ పేరును నేను ఎప్పుడు తగ్గించలేను. నువ్వు కఠినంగా నాతో మాట్లాడినా, నా మంచి కోసమే కదా! Pappa నువ్వు అలా మాట్లాడకపోతే నేను హాస్టల్‌లో ఉండేదాన్ని కాదు కదా! అలాగే తమ్ముడు, నేను ఏ రోజు నీకు Bad name తీసుకురాము. మాకు తెలుసు శ్రీనివాస్ అంటే ఊరిలో ఒక Brand, ఆ Brand ని తన పిల్లలు ఇంక ఎక్కువ చేస్తారు కాని తక్కువ ఎలా చేస్తాం Pappa .నీ కూతురు, కొడుకు ఎల్లయ్య, బొందమ్మ పెంపకంలో పెరిగారు. వాళ్ళ దగ్గర పెరిగాక వాళ్ళ మనసులో కాని లో కాని ఎలాంటి తప్పుడు ఆలోచనలు వస్తాయి Pappa చెప్పు. నీ Bajjamma ఎప్పుడు నిన్ను High లోనే ఉంచుతుంది. దాని కోసం ఎంత కష్టమైన పని అయినా ఇష్టంగా చేస్తుంది. No one is important more than you pappa.

You're always my king, I am always your little princes.

Yours loving princess
Bajjamma.

ఈ లేఖ చదివిన శ్రీను చాలా సంతోషించాడు. ప్రస్తుతం శ్రీజ డిగ్రీ చదువుతంది.

# కొడుకు చదువు

తన కొడుకుని కూడా విజ్ఞాన్ మోడల్ హైస్కూల్‌లో 4వ తరగతి వరకు చదివించాడు. తరువాత ఒక స్కీమ్ ద్వారా ఓ ప్రైవేట్ స్కూల్‌లో చేర్పించాడు. శివ కూడా చదువులో ఎప్పుడూ ముందుండేవాడు. అలా శివ ఇందూర్ మోడల్ హైస్కూల్‌లో చదివాడు. శివ కూడా అన్ని రంగాలలో ముందుండేవాడు. స్కూల్ వాళ్ళు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. అందులో శివ పాల్గొని మంచి ప్రదర్శన ఇచ్చాడు. ఆ ప్రదర్శనలో శివ మంత్రి పాత్రి పోషించాడు. అందులో చక్కగా ప్రదర్శించాడు. ఆ ప్రదర్శన వార్తాప్రతికలో కూడా వచ్చింది. శివకి స్కూల్‌లో మరియు బయట మంచి పేరు తనకే కాక తన తల్లిదండ్రులకు కూడా తీసుకువచ్చాడు. శివ డ్యాన్స్ కూడా చాలా బాగా చేస్తాడు. ఇందూర్‌లోనే 10వ తరగతి పూర్తి చేశాడు. ప్రసుత్తం హైదరాబాద్‌లో శ్రీ చైతన్య కళాశాలలో 11వ తరగతి చదువుతున్నాడు.



# ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

శక్కర్‌నగర్: బోధన్ పట్టణ శివారులోని ఇందూర్ హైస్కూల్‌లో శనివారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, జడ్పీ వైస్‌చైర్మన్ రజితాయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేందుకు పాఠశాల తరపున ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగిందన్నారు. పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ అందరినీ ఆకట్టుకుంది. మూడు గంటల పాటు పార్లమెంట్‌ను తలపించేలా ప్రదర్శించారు. అన్ని పార్టీలకు చెందిన నేతలతో పాటు, రాజకీయ అంశాలపై చర్చ సాగింది. రాజకీయ నేతలతో పాటు, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు బిల్లు, ఆర్టికల్ 370, నిర్భయ చట్టం అమలు వంటి అంశాలపై విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మాక్ పార్లమెంట్‌లో స్పీకర్‌గా అంబదాస్, డిప్యూటీ స్పీకర్‌గా పి.శృతి , ఎంఐఎం నాయకునిగా శివబాలాజీ, టీఆర్ఎస్ ఉద్యమనేతగా పి.వర్షిత్‌తో పాటు, పలువురు విద్యార్థులు సభ్యులుగా వ్యవహరించారు. ఈ మాక్ పార్లమెంట్ నిర్వహించిన విద్యార్థులను ప్రతి ఒక్కరూ అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, జడ్పీ వైస్ చైర్మన్ రజితాయాదవ్, బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్, జడ్పీటీసీ సభ్యురాలు గిర్దావర్ లక్ష్మీగంగా రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంజీవ్‌కుమార్, ఎంఏ. రజాక్, నర్సింహారెడ్డి, డాక్టర్ శివప్ప, కొలిపాక బాలరాజు, పసులేటి గోపీకిషన్, లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్‌రావు, వై.శ్రీనివాస్‌రావు, సూర్యనారాయణ, సూర్యప్రకాశ్, సుబ్బారావు, శ్యాంసుందర్, పాఠశాల కరెస్పాండెంట్ కొడాలి కిషోర్, ప్రధానోపాధ్యాయులు రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌ఛార్జీ స్వాతితో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ వైస్ చైర్ పర్సన్

మాక్ పార్లమెంట్‌లో మాట్లాడుతున్న విద్యార్థి శివబాలాజీ

## శ్రీనివాస్ చేసిన పెళ్లిళ్లు

తన అక్కల పెళ్ళిళ్ళు అన్నీ శ్రీనివాస్ తన బాధ్యతగా తీసుకుని అన్ని విధాలుగా తానే దగ్గరుండి చూసుకున్నాడు. ఏ పెళ్ళిలో అయిన శ్రీను, శైలు ఉంటే చాలు అని కుటుంబ సభ్యులు అనుకుంటారు. శ్రీన తన ప్రతి బాధ్యతని సక్రమంగా నిర్వహించాడు. శ్రీను వాళ్ళ అక్కల మొదటి వివాహానికి, అంటే వాళ్ళ మొదటి కూతురు అయిన కొడుకు అయిన వివాహానికి తులం బంగారం పెడుతాడు. శ్రీను తన బాధ్యత ఏనాటికి మరువలేదు.






Artwork by **P. Kartheeka**
B.A. II Year

# ముగింపు

ఇలా శ్రీను తన జీవితంలోఅన్నీ సాధించాడు. ఇంకా సాధిస్తాడు. శ్రీను తన అక్కలని తన తల్లిదండ్రులను ఇప్పటికి ఎప్పటికి ప్రేమ చూసుకుంటాడు. తన పిల్లలను ఉన్నత స్థాయిలో ఉంచుతాడు. శ్రీను ఎక్కువ చదువుకోకపోయిన తన జీవితంలో తాను అనుకున్న ప్రతి ఒక్కటి గెలుచుకున్నాడు. చుదువుకున్న వాళ్ళు కూడా చేయలేని పనులు శ్రీను చేశాడు. తన జీవితానికి ఒక్క అర్థం తెచ్చుకున్నాడు. శ్రీను తన జీవితంలో ఒక కొడుకుగా, ఒక తమ్ముడిగా, ఒక అన్నగా, ఒక తండ్రి, ఒక భర్తగా తాను మంచి పేరు తెచ్చుకున్నాడు. తన జీవితాన్ని ఎందరికో స్ఫూర్తిదాయకంగా చేసాడు.

# Part -II

## My Feelings Towards Family

ఫ్యామిలీ అనేది ప్రతిఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఎందుకంటే ఒక మనిషి తన జీవితంలో ఏ పని చేసినా, ఏ తప్పు జరిగినా, ఏ అన్యాయం జరిగినా, ఒక ఫ్యామిలీ ఉంటే వారి తరపున ఖచ్చితంగా ఉంటారు. కష్టసుఖాలలో ఫ్యామిలి ఉంటేనే We can share our emotions with our family కాని మనం కొన్ని Adjust కావాలి. అంటే మనం అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరు ఏదో ఒక మాట చెబుతారు. కాని మనం అందులోని Positive ఉన్నవి మాత్రమే తీసుకోవాలి. అలా చేస్తే మనం ఆ ఫ్యామిలీలో కచ్చితంగా గొప్పగా బ్రతికేస్తాము.

## My idea about love:

ప్రతి మనిషి జీవితంలో వచ్చే ఒక అద్భుతమైన సమయం ప్రేమ. ఆ ప్రేమ వ్యక్తికి అది ఆడ కాని, మగ కాని దాన్నిపొందే విధానం బట్టీ, దాని విలువ తెలుస్తుంది. నా చిన్నతనంలో నాకు ఊహ తెలిసిన సమయంలో మా నాన్న మీద వాళ్ళ అమ్మకి ఉన్న ప్రేమని చూసి, తన కొడుకు ఇంకో కూతురికి జన్మని ఇచ్చినా తనకి మాత్రం, తన కొడుకు ఎప్పుడు గారలపట్టి అప్పుడు ఆ ప్రేమ అర్థం కాలేదు కాని, ఇప్పుడు తెలుస్తుంది. ఒక తల్లికి తన బిడ్డ మీద ప్రేమ చావదు. అది నేను తెలుసుకున్న మొట్టమొదటి ప్రేమ.

## About Success:

గెలుపు అనేది మనం సాధించిన విజయం అనుకోవడం కాదు అని తెలుసుకోవడానికి చాలా సమయం పట్టింది. మన సమాజంలో మనతో ఉన్నవారి సమస్యని మనకి తోచినంత సహాయం చేసి వారి గెలుపుని మన గెలుపుగా భావించడమే నిజమైన గెలుపుకి అర్థం అని తెలిసింది. మనం గెలిచాము అనుకుంటాము కాని మన గెలుపు వెనక ఎంత మంది కృషి ఉందో తెలిసినప్పుడు ఆ గెలుపులోని సంతోషాన్ని మనం గెలువడానికి కృషి చేసిన వారికి అంకితం చేసినప్పుడే మనకి నిజమైన గెలుపు.

## My strength and my weakness :

My strength is my Dad. నేను ఏ పని చేసినా, మా Daddy నా పక్కన ఉంటే నేను దానిలో కచ్చితంగా గెలుస్తాను. తాను ఇచ్చిన ధైర్యం, నమ్మకం నాకు కొండంత ఉత్సహం ఇస్తుంది.

Weakness : My weakness is my Daddy's love. మా Daddy ప్రేమ లేకపోతే నేను ఒక్క క్షణం కూడా ఉండలేను. మా నాన్న ప్రేమ కోసం ఏది చేయమన్న ఖచ్చితంగా చేస్తాను. అలాగే ప్రతిఒక్కరి Weakness కూడా మనకి అనుకూలంగా చేసుకోవాలి దానివల్ల కూడా ఇంక మనకి ఉపయోగం కావాలి.

## Suggestions to society about Family

**బంధం నిలువడానికి ప్రతి ఒక్కరు చేయవలిసిన రెండు విషయాలు:**

1. కష్టం ఎవరికి వచ్చినా, ఆ కష్టం నాది అని భావించి వారికి ధైర్యంగా 'నేను ఉన్నాను' అని నిలబడాలి.

2. మనం ఎంత ప్రేమించినా, మనని వారు ప్రేమించకున్న ఎదుటివారు నోరు జారిన, తప్పు మనది కాకున్న, ఒక్క అడుగు

## I am giving an example about my relationship

I am gving aan exmpl
Jsut sea tihs mesege
Everey speling off tihs mesege iss wrong
Bt still yuo can reed itt
without ayn mistake

If you want true relationship
just ignore mistake
And understand them.

## About the Author



**Srija's Chinnithalli Korika** opens up an autobiographical narrative that naturally emerges as a consequence in the midst of experiences of growing in a structure we haven't chosen, with bodies and borders we haven't chosen, to cope within the existence in a point of time and space we haven't chosen for a period and context we do not choose. But undoubtedly, one has the privilege to make a choice — choice of particular values that bind our very consciousness or principles that immensely shape the very experience of joint family—-according to the young author—of blood relationships that resonate through the roots of our very identity and culture. Caught up beautifully within the discourse of herself, of her people, Srija reflects back more luminously with a larger self-image which powerfully holds faith in human relationships. Her work shimmers with an enduring hope for family, only to awaken to the promising echoes of human structures.

Srija Sirigiri is currently pursuing MSCs II year at TSWRDC, Nizamabad. Her parents Shailaja and Srinivas Sirigiri remain the foremost inspiration for the author to pay an immense tribute to her family through this celebratory work. Srija hails from Waddiyat village, Nizamabad district.

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com